తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
18 జూన్ 2026
పేజీలు : 8





○మృగశిర ముగిసినా మండే ఎండలు? ○చినుకు రాక అల్లాడుతున్న రైతులు!
○ఆకాశం నల్లబడితే ఆశ? మేఘం కదిలితే భరోసా..
○ఊరిలో చెరువు ఉండదు అడవిలో చెట్లు ఉండవు మరి వర్షం ఎలా..?
○ప్రకృతిని కాపాడితేనే వర్షం కాపాడుతుంది..

# తొలకరి కలవరం



**మణుగూరు, జూన్ 17 (జనంసాక్షి):** మృగశిర ముగిసినా మండే ఎండలు? చినుకు రాక అల్లాడుతున్న రైతులు..! మృగశిర కార్తె ముగిసింది? ఆరుద్ర అడుగుపెట్టింది? కానీ వర్షం మాత్రం ఇంకా రాలేదు. ఆకాశం మారుతోంది గానీ, భూమి బాధ మాత్రం మారడం లేదు. రోజురోజుకీ పెరుగుతున్న ఎండ వేడి వృద్ధులను, చిన్నారులను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. శరీరం తట్టుకోలేని ఉష్ణోగ్రతలు, ఉక్క పోతతో ఊపిరాడని వాతావరణం, నీటి కొరతతో ఎండిన చెరువులు దీంతో జీవితం నరకప్రాయంగా మారింది. వృద్ధులు బయటకు రావడానికి భయపడుతున్నారు. చిన్న పిల్లలు జ్వరాలు, వడదెబ్బలతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఇదంతా ఒకవైపు అయితే? మరోవైపు రైతులు వర్షం కోసం ఎదురుచూస్తు . విత్తనాలు చేతిలో పెట్టుకుని, పొలాలు సిద్ధం చేసుకుని, రైతు ఆకాశం వైపు చూస్తున్నాడు. "ఈసారి అయినా వర్షం పడుతుందా?" అనే ప్రశ్నకు సమాధానం మాత్రం కనిపించడం లేదు. వర్షం ఆలస్యం అంటే పంట ఆలస్యం. పంట ఆలస్యం అంటే అప్పులు. అప్పులు అంటే రైతు జీవితంలో మరో అంధకారం. ప్రభుత్వాలు సమావేశాలు వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు తయారు చేస్తాయి. కానీ ఎండలో కాలిపోతున్న ప్రజలకు, వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులకు తక్షణ భరోసా ఎక్కడ?

**వర్షం లేటైతే- రైతు పడే ఆవేదన**

ఆకాశం నల్లబడితే ఆశ? మేఘం కదిలితే భరోసా? కానీ చినుకు పడకపోతే ఆ ఆశే రైతుకు ఆవేదనగా మారుతుంది. వర్షం లేటైతే రైతు జీవితంలో ఒక్కరోజు కాదు?

మిగతా 2లో

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే

# ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

రూ.65 లక్షలతో సీసీ, గ్రావెల్ రోడ్ల నిర్మాణాలకు భూమిపూజకల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**బూర్గంపహాడ్, జూన్ 17 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని భద్రాచలం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం బూర్గంపహాడ్ మండలంలో పర్యటించిన ఆయన, మండల కేంద్రంలో రూ.65 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్డు పనులకు ప్రజాప్రతినిధులతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామాల్లో అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. తొలుత ఎమ్మెల్యే పాయంను స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు గజమాలతో సత్కరించి ఘనంగా స్వాగతించారు. అనంతరం ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న చెన్నం ప్రసాద్ సతీమణి వెంకటరమణ, చెన్నం సత్యనారాయణలను

మిగతా 2లో

రైతులకు ఊరట..

# పాత లింగాల చెరువు కట్టకు శాశ్వత పరిష్కారం

- పాత లింగాల చెరువు కట్టను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య
- రూ.2.16 కోట్లతో శాశ్వత మరమ్మతులకు చర్యలు - అధికారులకు ఆదేశాలు



**కామేపల్లి, జూన్ 17 (జనంసాక్షి):** కామేపల్లి మండల పరిధిలోని పాత లింగాల చెరువు కట్టను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ శ్రీనివాసరెడ్డి మంగళవారం పరిశీలించారు. గత ఏడాది తుఫాన్ ప్రభావంతో చెరువు కట్టకు గండ్లు పడి తెగిపోవడంతో అప్పట్లో తాత్కాలిక మరమ్మతులు మాత్రమే చేపట్టారు. రాబోయే వర్షా కాలంలో మళ్లీ చెరువు కట్ట దెబ్బ తినకుండా శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వం రావు సహకారంతో రూ.2.16 కోట్ల నిధులతో చెరువు కట్టకు శాశ్వత మరమ్మతులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ సందర్భంగా చెరువు కట్టను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట్రామ్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్‌తో

# దౌర్జన్యంగా గిరిజన రైతు భూమి ఆక్రమించేందుకు ప్రయత్నం

○తమ తాతల నుండి వస్తున్న వారసత్వ భూమి పై మాజీ వీఆర్వో  కన్ను
○న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని బాధితుడి ఆవేదన..



**తిరుమలాయపాలెం జూన్ 17 (జనంసాక్షి):** దౌర్జన్యంగా గిరిజన రైతు భూమి ఆక్రమించేందుకు రిటైర్డ్ మాజీ విఆర్ఓ ప్రయత్నిస్తూ పోలీసు అధికారు లతో స్థానికేతర రాజకీయ నాయకులతో బెదిరింపు లకు పాల్పడుతున్నాడని గిరిజన రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇస్లావత్ తండాకు చెందిన బాధితుడు గిరిజన రైతు ఇస్లావత్ ధుబ్ల విలేకరులకు చెప్పిన వివరాలు ప్రకారం ఇస్లావత్ తండా కు చెందిన ఇస్లావత్ వస్రం ఆయన జీవించి ఉన్నప్పుడు సుమారు 60 సంవత్సరాల క్రితం మహ్మదాపురం రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 105/ ఊ ఎకరం 105/ఎ లో 10 గుంటలు భూమి క్రీస్తు మత బోధనలు బోధించే అప్పటి సీఎస్ఐ ఫాస్ట్ రేట్ చైర్మన్ లాజరస్ లాల్ సింగ్ డోర్నకల్ బిషప్ పట్టా పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని తమ తాత ద్వారా తమ తండ్రికి తండ్రి ద్వారా తనకి వారసత్వంగా వచ్చిన భూమి సాగు చేసుకుంటూ జీవనం సాగి స్తూ కుటుంబాన్ని పోషించుకుంటు న్నాం ఇట్టి క్రమంలో ఆ ప్రాంతానికి చెందిన మాజీ విఆర్ఓ గిరిజన రైతు భూమిపై కన్ను వేసి ఆక్రమించుకునేనీదుకు ప్రయత్నిస్తూ ఆయనకున్న సర్వే నెంబర్లు తమ భూమి ఉందంటూ దౌర్జన్యంగా గిరిజన రైతు వ్యవసాయ భూమిలో రాతి స్తంభాలతో ఫెన్సింగ్ ఫెన్సింగ్ వేయిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని గిరిజన రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తన భూమిని కాపాడుకునేందుకు రైతు రెవెన్యూ అధికారులను న్యాయస్థానాన్ని ఆశ్రయించి బాధ్యులపై న్యాయ పోరాటంలో తెలుసుకుంటాన నిగిరిజన రైతు వ్యవసాయ భూమిపై మాజీ విఆర్వో ప్రమేయం ఏంటి అని ఆయన ప్రశ్నిస్తున్నాడు.

# తొలకరి కలవరం

ఒక్క కాలం మొత్తం తలక్రిందులవుతుంది. విత్తనాలు కొనుగోలు చేశాడు, పొలాలు దున్నించాడు, ఎద్దులు అలసిపోయాయి, ట్రాక్టర్లకు అప్పులు పెరిగాయి. కానీ వర్షం మాత్రం ఆకాశా నికే పరిమితమైంది. చినుకు పడితే చాలు అను కుంటే, అది పడకపోవడం రైతు గుండెల్లో వేల ప్రశ్నలు పుట్టిస్తుంది. “ఇప్పుడు విత్తాలా?” “ఇంకా ఆగాలా?” “ఆగితే పంట కాలం పోతుందా?” “విత్తితే నష్టమా?”ఈ సందేహాలే రైతును రాత్రిళ్లు నిద్రపోనివ్వటం లేదు.ఇది ప్రకృతి సమస్య మాత్రమే కాదు. ఇది జీవన సమస్య. ఇది అన్నదాత ఆవేదన.

**ఇలా ఎందుకు జరుగుతోంది:**

ఒకప్పుడు కార్తెలకు క్రమం ఉండేది. ఇప్పుడు ఆ క్రమమే చెడిపోయింది. ఎండాకాలం పొడవెక్కుతోంది, వర్షాకాలం చిన్నబడుతోంది. మేఘాలు ఏర్పడుతున్నాయి కానీ కురవడం లేదు. ఇది స్పష్టమైన వాతావరణ అసమతుల్యత. అడవులు ఉంటేనే మేఘాలు ఏర్పడతాయి. అడవులు తగ్గితే తేమ తగ్గుతుంది. తేమ తగ్గితే వర్షం ఆలస్యం. మనమే చెట్లు నరికి, మళ్లీ వర్షం రాలేదని ఆకాశాన్ని నిందిస్తున్నాం.ఒకప్పుడు ప్రతి ఊరిలో చెరువు ఉండేది. ఇప్పుడు చెరువుల స్థానంలో లే అవుట్లు, భవనాలు. నీరు నిల్వ లేకపోతే వాతావరణంలో తేమ తగ్గిపోతుంది. దీంతో వర్షం దూరమవుతుంది.ఎండ ఎక్కువైతే నీరు వేగంగా ఆవిరవుతుంది. కానీ ఆవిరి మేఘాలుగా మారేంత సమతుల్యత లేకపోతే వర్షం కురవదు. అందుకే ఎండ పెరుగుతున్నా చినుకు మాత్రం పడడం లేదు. అందుకు కారణం అతిగా బోర్లు, అతిగా కాంక్రీట్, అతిగా కాలుష్యం. భూమి శ్వాస ఆడకపోతే ఆకాశం స్పందించదు. చినుకు నేల చేరదు.



## పాత లింగాల చెరువు కట్టకు శాశ్వత పరిష్కారం

పాటు ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పనులను వెంటనే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.తెలంగాణ రైతాంగ సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, సాగునీటి సౌకర్యాల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగానే పాత లింగాల చెరువు కట్టకు 8 మీటర్ల వెడల్పు, 15 మీటర్ల లోతుతో పూర్తి కాంక్రీట్ నిర్మాణం ద్వారా శాశ్వత మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. నాలుగు నుంచి ఐదు రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్ పూర్తయ్యే అవకాశముందని చెప్పారు.చెరువు కట్టకు శాశ్వత మరమ్మతులు చేపట్టనున్నందుకు పరిసర రెండు గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్, డీఈ భానుమూర్తి, ఏఈ శ్యాంకుమార్, సర్పంచ్ ఇట్ట శ్రీను, కిన్నెర సుజాత, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి, యడ్లపల్లి బాబు, పండగ కోటి బుచ్చయ్య, జూపూడి గోపాలరావు, బైరెడ్డి యుగంధర్ రెడ్డి, రాయల లక్ష్మయ్య, రాయల పెద్ద వెంకన్న, గింజల నర్సిరెడ్డి, భావ్‌సింగ్ తదితరులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

వారి నివాసంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీఅనంతరం మండల పరిధిలోని సారపాక వాసవీ ఫంక్షన్ హాల్‌లో తహశీల్దార్ కేఆర్‌కే ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 34 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేయడంతో పాటు 25 మంది లబ్ధిదారులకు రూ.13 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్నాయని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ కేఆర్‌కే ప్రసాద్, పీఆర్ డీఈ పొదెం వెంకటేశ్వరరావు, ఏఈ చక్రధరాచారి, సర్పంచులు మందా నాగరాజు, బాదం వెంకటేశ్వరరెడ్డి, పోతినేని సూరమ్మ, సర్పా నాగమణి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, కాంగ్రెస్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, భజన ప్రసాద్, ఇంగువ రమేష్, వారాల వేణు, పూలపెల్లి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళగూడెం లో ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభం

**యాదగిరిగుట్ట జూన్ 17 (జనంసాక్షి)**

యాదగిరిగుట్ట మండలంలోని ఓఖఖూ తాళ్ళగూడెం పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ బి.బిక్షపతి మరియు గ్రామ సర్పంచ్ శ్రీమతి స్వప్న శ్రీహరి , స్థానిక మండల విద్యాధికారి కే.శరత్ యామిని బుధవారం రోజు పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ బి.బిక్షపతి మాట్లాడుతూ పాఠశాలలో చేరిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకములు, నోటు బుక్స్ , యునిఫార్మ్ , మధ్యాహ్న భోజనం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తాళ్ళగూడెం లో ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభానికి సహకరించిన గ్రామ సర్పంచ్ శ్రీమతి స్వప్న శ్రీహరి గారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఓ. మల్లికార్జున్ , అఖీఖ రమేష్ , ఒఆం భాస్కర్, గ్రామ ఉప సర్పంచ్ గోవర్ధన్ , వార్డు సభ్యులు ప్రవీణ్ కుమార్ , కావ్య,మహేశ్వరి, పంచాయతి సెక్రటరీ మహేందర్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## యోగా అవగాహన ర్యాలీని విజయవంతం చేయాలి



**సూర్యాపేట (జనంసాక్షి):**

ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 19న జిల్లా కేంద్రంలో నిర్వహించే యోగా అవగాహన ర్యాలీని విజయవంత చేయాలని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం నిర్వాహకులు, యోగ గురూజీ చాడ పాపిరెడ్డి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అవగాహన సదస్సులు, ర్యాలీలు జరుగుతున్నందున సూర్యాపేట పట్టణం లో కూడా యోగా ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ నెల 19న ఉదయం 6 గంటలకు ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నుండి ప్రారంభమయ్యే ర్యాలీలో యోగా సాధకులు, అభిమానులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో యోగా సాధకులు మల్లారెడ్డి, గోరెంట్ల శ్రీనివాస్, నల్లెడ సుదర్శన్ రెడ్డి,కళ్యాణి, పాల్వాయి పద్మ, శ్రీనాథ్, బాణాల శ్రీనివాస చారి ఎస్.మురళీకృష్ణ, కె.సైదులు,వెంకటేశ్వర్లు, శ్రీధర్, మంజుల, సరిత, ధనలక్ష్మి, శ్రీనాథ్, పద్మ, సుజాత, ఉష, ఎస్.నాగరాజు, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అవగాహన సదస్సును విజయవంతం చేయాలి

**యాదగిరిగుట్ట జూన్ 17 (జనంసాక్షి)**

వంగపల్లి ఫంక్షన్ హాల్ ను పరిశీలించిన ఎన్ డీసిసిబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గురువారం రోజున ఉ. 10:00 గంటలకు యాదగిరిగుట్ట మండలం, వంగపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్ లో (మోటకొండూరు రోడ్) ఆలేరు నియోజకవర్గ స్థాయి పై బూత్ ఏజెంట్ల అవగాహన సదస్సు ను విజయవంతం చేయాలని ఎన్ డీసిసిబీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం వంగపల్లి గ్రామంలోని ఫంక్షన్ హాల్ పరిశీలించి ఏర్పాట్లపై పార్టీ కార్యకర్తలకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి , రాఎఖీ అవగాహన సదస్సుల జిల్లా ఇంచార్జ్, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సభ్యత్వ నమోదు ఇంచార్జ్, మాజీజెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు బీఆర్ఎస్ పార్టీ



నియోజకవర్గ ఇన్చార్జ్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు.కంచర్ల రామకృష్ణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆలేరు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు,యువజన, విద్యార్థి, సోషల్ మీడియా, మహిళ, రైతు, కార్మిక విభాగాల మండల, గ్రామ కమిటీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరే వెంకటయ్య , యాదగిరిగుట్ట పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, రామాజీపేట సర్పంచ్ గడ్డం దేవేందర్, ఉప సర్పంచ్ ఒగ్గు మల్లయ్య, వంగపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు అచ్చిన కృష్ణస్వామి, నాయకులు రేపాక స్వామి రేపాక మహేందర్, బొట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల సమగ్ర వికాసమే సంస్కార్ స్కూల్ లక్ష్యం

**సూర్యాపేట(జనంసాక్షి):**




నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు సంస్కారం, విలువలు, వ్యక్తిత్వ వికాసం కూడా అత్యంత అవసరమని సంస్కార్ స్కూల్ కరస్పాండెంట్ గుండా సతీష్ అన్నారు.స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి మశ్వేతతో కలిసి పట్టణంలోని నల్లాలబావి ఎదురు సందులో నూతనంగా సంస్కార్ స్కూల్ నుప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందించేలా విద్యాబోధన అందిస్తామని తెలిపారు.ఆధునిక సౌకర్యాలు, నిపుణులైన ఉపాధ్యాయ బృందంతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడం తమ సంకల్పమని అన్నారు.తమ పాఠశాలలో నర్సరీ నుంచి ఏడవ తరగతి వరకు డిజిటలైజ్ క్లాస్ విధానంలో విద్యా బోధన చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళ్యాణి, జ్యోత్స్న, మనీషా, గీత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే

**చింతపల్లి, జూన్ 17(జనంసాక్షి)** చింతపల్లి మండలం తీదేడు(వెంకటంపేట) గ్రామంలో సందే వెంకటమ్మ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి కావడంతో గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతంగా అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. అనంతరం నూతన గృహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, సందే వెంకటమ్మ కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, హౌసింగ్ ఏఈ చందు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శేఖర్, మాజీ సర్పంచ్‌లు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, కొత్త రాంసింగ్, సర్పంచ్ స్వప్న, ఉప సర్పంచ్ ఇడమోని వెంకటయ్య, ధరణిపతి రమణారావు, సందే లక్ష్మయ్య, శివర్ల శంకర్ యాదవ్, మురళి, సందే వెంకటయ్య, నర్సింహా, అంజయ్య, మీనారావు, కొరివి యాదగిరి, కొండల్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఈ నెల 20న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

## ఎస్ ఐ రుద్ర క్రాంతి కుమార్




**తుంగతుర్తి జూన్ 17 (జనంసాక్షి)** ఈనెల 20న జాతీయ లోక్దాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎస్ ఐ రుద్ర క్రాంతి కుమార్ సూచించారు .బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయస్థానాల చుట్టూ ఏళ్ల తరబడి తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకునే కంటే.. పరస్పర అంగీకారంతో సమస్యలను పరిష్కరించుకొని రాజీ మార్గమే రాజమార్గంగా మలుచుకోవాలని అన్నారు కక్షిదారులకు నిజమైన రాజమార్గం త్వరితగతిన, అత్యంత సులభంగా, తక్కువ ఖర్చుతో చట్టబద్ధమైన న్యాయం అందించడమే లక్ష్యంగా జూన్ 20న నిర్వహించనున్న ఈ ఏడాది రెండవ జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలు, కక్షిదారులు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రామిసరీ నోటు కేసులు, భూమి వివాదాలు, కుటుంబ పరమైన కేసులు, భార్యాభర్తల తగాదాలు విడాకులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు పరిష్కరించుకోవచ్చని అన్నారు, చిన్నచిన్న కేసులతో మాట పట్టింపులతో క్షణికావేశంతో కక్షలు పెంచుకొని కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని కోరారు.

# మానవత్వాన్ని చాటుకున్న మిత్రులు

## మరణించిన మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**కోదాడ,( జనంసాక్షి)** కష్టాల్లో ఉన్న స్నేహితుడి కుటుంబానికి తామున్నామంటూ తోటి మిత్రులు మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకెళితే 1995 నాగార్జునసాగర్ లో ఏపీ ఆర్ ఎస్ పదవ తరగతి వరకు చదివిన మిత్రులు దేశ, విదేశాలలో స్థిరపడ్డారు. వారందరూ వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుచేసి మిత్రుల కష్ట సమయాలలో ఆర్థికంగా ఆదుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో కోదాడ మండలం గణపవరం గ్రామానికి చెందిన ఇంటి శేఖర్ నాయుడు అకాల మరణం చెందాడు. దీంతో అతడి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది..ఈ విషయం తెలుసుకున్న మిత్రులందరూ తమ వంతు బాధ్యతగా ఆ కుటుంబానికి సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. అందరూ కలిసి చొరవ తీసుకుని 1 లక్ష 12 వేల రూపాయలు చేకూర్చారు. సేకరించిన నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులోనూ ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని మిత్రులు భరోసా ఇచ్చారు. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థుల ఉదారత్వాన్ని స్థానికులు, గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గణపవరం గ్రామ పూర్వ విద్యార్థులు, హుజూర్నగర్ అగ్రికల్చర్ పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్ డాక్టర్ లింగయ్య , టీచర్ కత్తి శంకర్, జె శ్రీను, చాంద్ పాషా, సైదులు, ప్రవీణ్ కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




వేసవి సెలవుల అనంతరం కొత్త విద్యా సంవత్సరం మొదలైంది. తొలిరోజు పండుగ వాతావరణంలో కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజీలో గల ఎస్పిఆర్ పాఠశాల యాజమాన్యం వినూత్నంగా వెల్కమ్ టు ఎస్పిఆర్ మై ఫస్ట్ డే అని ప్రత్యేక పూల లోగోలతో విద్యార్థులకు స్వాగతం పలికారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాఠశాలకు హాజరయ్యారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మొదటి రోజు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఆప్యాయంగా ఆహ్వానించారు.

కొండమల్లేపల్లి, జనంసాక్షి.

# 20 కేఎల్ నూతన వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**చింతపల్లి, జూన్ 17(జనంసాక్షి)** చింతపల్లి మండలంలోని తీదేడు గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అదనంగా 20 కేఎల్ సామర్థ్యం గల నూతన వాటర్ ట్యాంక్‌ను మంజూరు చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌ను గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు ప్రస్తుతం గ్రామ ప్రజల అవసరాలకు సరిపోవడం లేదన్నారు. గ్రామ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో నీటి అవసరాలు కూడా అధికమవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి కొరత తీవ్రంగా ఎదురవుతోందని తెలిపారు.గ్రామ ప్రజలకు నిరంతరాయంగా, సరిపడా తాగునీటి సరఫరా అందించాలంటే అదనంగా 20 కేఎల్ సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ అత్యవసరమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్లు ఉలుపాల శేఖర్ రెడ్డి, ధరణిపతి రమణారావు, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్, శివర్ల పర్వతాలు యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మద్ది రామారావు, సిమ్మర్ల శ్రీను యాదవ్, మెరిక శంకరయ్య, సందే దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**సూర్యాపేట(జనంసాక్షి) :** ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 9వ వార్డు కౌన్సిలర్ బందారు మంగమ్మ వెంకన్న అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ వార్డులో వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.ప్రస్తుత కాలంలో కంటి సంబంధిత సమస్యలు చిన్నవారి నుంచి పెద్దవారి వరకు ఎక్కువగా కనిపిస్తున్నాయని అన్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవడం ద్వారా తీవ్రమైన ఇబ్బందులను నివారించవచ్చని సూచించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజలు ఇటువంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జానయ్య, రాజు, ఎల్లయ్య, వెంకన్న, ఆశ వర్కర్ గంగ, నిర్మల, అర్పి రేణుక, విజయరాణి, వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి సిబ్బంది జనార్దన చారి, సిహెచ్.శంకర్, నిస్సి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలి:ఏఐఎస్ఎఫ్ , ఏఐవైఎఫ్

**పలిగొండ, జూన్ 17( జనం సాక్షి )** మండల కేంద్రంలోని శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బయటాయించి ధర్నా నిర్వహించి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పుల శాంతి కుమార్ ,ఎల్లంకి మహేష్ సంయుక్తంగా మాట్లాడుతూశ్రీ చైతన్య పాఠశాలకు బిల్డింగ్ పర్మిషన్ లేకుండా పాఠశాలకు ఉండవలసిన అనుమతులు ఏమి లేకుండా ఫైర్ సేఫ్టీ పాటించకుండా విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని పాఠశాల ప్రిన్సిపల్ ను పర్మిషన్ సంబంధించి వివరాలు అడగగా సమాధానం ఇవ్వకపోవడంతో సంబంధిత ఎంఈఓ ని ఫోన్లో వివరణ కోరగా పర్మిషన్ సంబంధించి ఇంకా అప్రూవల్ ఇంకా కాలేదని ఆయన తెలిపారు అని వారన్నారు.ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు ఇష్టం ఉన్నట్లుగా ఫీజులను వసూలు చేస్తూ పుస్తకాలను విక్రయిస్తున్నారని వారిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సూరారం కళ్యాణ్, ఏఐవైఎఫ్ మండల సమితి సభ్యులు కనకబోయిన నందు, ఏఐఎస్ఎఫ్ నాయకులు సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలగిరి ప్రభుత్వ బడికి అడ్మిషన్ల జోష్ ఫలితాల్లో ఆదర్శం




- మూడు రోజుల్లో శతకం దాటిన అడ్మిషన్లు
- సర్కారు బడి సత్తాకు ప్రజల ముద్ర



**తుంగతుర్తి జూన్ 17 (జనం సాక్షి)** తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అడ్మిషన్లు జోష్ కనిపిస్తుంది, సర్కార్బడుల్లో ఏం చెప్తారులే అని పిల్లల తల్లిదండ్రుల లో నాటుకుపోయిన భావనలో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది, ఇటీవల ఈ పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించి జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సాధించి సత్తా చాటడం, పాఠశాల విద్యార్థులలో ఇద్దరు విద్యార్థులు త్రిబుల్ ఐటీ కి సీట్లు సాధించడం తోపాటు మరో ఆరుగురికి డిఆర్డిఏ ఆధ్వర్యంలో కార్పొరేట్ జూనియర్ కళాశాలలో ఉచిత ప్రవేశాలు పొందడం తదితర సత్ఫలితాలు సాధించడం తో విద్యార్థుల తల్లిదండ్రుల చూపు తిరుమలగిరి జిల్లా పరిషత్ పాఠశాల వైపు మరలింది దీంతో గత మూడు రోజులుగా చేస్తున్న బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులకు విద్యార్థి తల్లిదండ్రుల నుండి భారీ స్పందన లభించడంతో మూడు రోజుల్లో 100 అడ్మిషన్లు సాధించారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్ సంకల్పం, ఉపాధ్యాయుల అంకిత భావం, సమిష్టి కృషి ఫలితంగా పాఠశాల విద్యా రంగంలో విశేష విజయాలు సాధిస్తూ తల్లిదండ్రుల విశ్వాసాన్ని చూరగొంటోంది. మూడు నెలల పాటు నిర్వహించిన బడిబాట కార్యక్రమం ద్వారా గ్రామాల వారీగా విద్యార్థులు, తల్లిదండ్రులను కలుసుకుని ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను వివరించారు. అడ్మిషన్ల పెంపు కోసం సుమారు 600 మంది విద్యార్థులను గుర్తించి, 300 మందికి పైగా విద్యార్థుల వివరాలను సేకరించి, వారి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించారు. పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విద్యార్థుల విజయాలను వివరించారు. ఈ కృషి ఫలితంగా పాఠశాల ప్రారంభమైన మూడో రోజుల కే 100కు పైగా అడ్మిషన్లు నమోదు కావడం విశేషం. ఇది ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రులకు పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 200కు పైగా కొత్త అడ్మిషన్లు సాధించి జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటిగా నిలవాలని పాఠశాల యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణమే లక్ష్యంగా ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తుందని ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాసులు తెలిపారు. తమ పాఠశాలలో నాణ్యమైన విద్య కార్పొరేట్ తరహా మౌలిక వసతులు మరియు ఇంగ్లీష్ మీడియం అందుబాటులోకి రావడంతో ప్రైవేట్ బడుల నుంచి అడ్మిషన్లు వస్తున్నట్లు తెలిపారు, బడిబాటలో కార్యక్రమంగా ఉపాధ్యాయులు ఇటీవల పదవ తరగతిలో విద్యార్థులు సాధించిన మార్కులతో కూడిన కరపత్రాలు, పాఠశాలలో నెలకొన్న వసతులపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ అడ్మిషన్లు పెంచటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో రాష్ట్రస్థాయి ర్యాంకుల సాధన లక్ష్యంగా పనిచేయుచున్నట్లు తెలిపారు.

# పార్టీ కి కార్యకర్తలే పునాది : మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి



**జనంసాక్షి, మిర్యాలగూడ :** పార్టీ కి కార్యకర్తలే పునాది అని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు మిర్యాలగూడ లో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అధ్యక్షతన జరిగిన బి ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ. ౘా. ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ఎం. సి. కోటిరెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డిజిటల్ మెంబర్షిప్ ద్వారా ప్రతి ఒక్క కార్యకర్తను డిజిటల్గా అనుసంధానం చేసి, పార్టీ అండగా నిలుస్తుంది. అలాగే ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైంది. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ౘా.ఎ.శ్రీ ప్రక్రియపై ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో దృష్టి సారించాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, అర్హులైన ఓటర్ ల తొలగింపును అడ్డుకునేలా ప్రతి కార్యకర్త అప్రమత్తం గా ఉండాలన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో డిజిటల్ మెంబర్షిప్ పూర్తి చేసి, ఉమ్మడి జిల్లాలోనే అగ్రగామిగా నిలపాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మరియు బడుగుల లింగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, అల్లుబెల్లి అమరేందర్ రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఎండి.మోశిన్ అలీ, ఎండి. యూసుఫ్, నల్లమోతు సిద్ధార్థ, ధనావాత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, జొన్నలగడ్డ రంగా రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.ఇలియాస్ ఖాన్, అంగోతు హతిరాం నాయక్, ఎండి.మగ్దుం పాషా, పెద్ది శ్రీనివాస గౌడ్, మట్టపల్లి సైదయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ధనావాత్ బాలాజీ నాయక్, చిర్ర మల్లయ్య యాదవ్, కుందూరు వీరకోటి రెడ్డి, కుర్ర సేవా నాయక్, కట్టా మల్లేష్ గౌడ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మాజీ జడ్పీటిసి లు, మాజీ ఎంపిపి లు, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.






# భక్తిశ్రద్ధలతో దేవాలయ 21వ వార్షికోత్సవ వేడుకలు

**కొండమల్లేపల్లి, జూన్ 17 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని చౌరస్తాలో గల ప్రముఖ దేవాలయం శ్రీసీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర దేవాలయం 21వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అయిదున్నర గంటలకు సుప్రభాత సేవా కార్యక్రమంతో మొదలుపెట్టారు. దేవతామూర్తులకు అభిషేకం చేసి పూలమాలలతో దివ్యాంగ సుందరంగా అలంకరణ చేశారు. అనంతరం ప్రముఖ పురోహితులు పాల గణపతి శర్మ, పాల సదాశివశర్మ, దేరం జయప్రకాష్ శర్మలు గణపతి, రుద్ర, రామతారక, నవగ్రహ, సర్వదేవత హోమాలు నిర్వహించారు. ఈ పవిత్ర హోమ కార్యక్రమంలో బొడిగ సాంబశివ గౌడ్ లలిత, బొడిగ శంకర్ గౌడ్ లక్ష్మీశ్రీ, చెట్లపల్లి శ్రీనివాస్ ఇందిర, రావుల సత్యనారాయణ కొండలమ్మ, ఏరుకొండ రాము లలిత దంపతులు కూర్చున్నారు. అనంతరం హోమంలో కూర్చున్న అయిదుగురు దంపతులను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసునూరు యుగేందర్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నీల లక్ష్మయ్య, కోశాధికారి మైల బుచ్చిరెడ్డి, నాయిని రమేష్ రెడ్డి, నాయిని సుభాష్ రెడ్డి, బచ్చు వెంకటేశ్వర్లు, రాచమల్ల నరసింహ, బూడిద వెంకటయ్య, నూతనగంటి ఈశ్వర్, వింజమూరు సత్యనారాయణ, కుంభం ముత్యపు రెడ్డి, నీల విజయ్, బూరుగు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**చందంపేట జూన్ 17(జనం సాక్షి)** చందంపేట మండలం పోలేపల్లి వద్ద ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన దేవరచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు లక్ష్మణ్ నాయక్ మరియు తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన ఎల్ఐసీ ఏజెంట్ నీరంజన్ నాయక్ ను దేవరకొండ పట్టణంలోని సంజీవని హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అవసరమైన అన్ని వైద్య సేవలు అందేలా చూడాలని, మెరుగైన చికిత్స అందించి త్వరగా కోలుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులకు సూచించారు. అనంతరం గాయపడిన వారికి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే , త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆందోళన చెందవద్దని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, హేమ్లాల్ నాయక్. పాల్గొన్నారు.

### ప్రైవేట్ పాఠశాలల్లో అక్రమాలపై ఆరోపణలు..

# అధికారులు ఎందుకు మౌనం..?

- నిబంధనలకు తూట్లు పొడుస్తున్న యాజమాన్యాలు..!
- అర్హత లేని టీచర్లతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా..?
- అడ్డగోలు ఫీజుల దోపిడీపై చర్యలు ఎక్కడ..?
- తనిఖీలు పేరుకేనా..? ముడుపుల మాయలో అధికారులా..?



**భూదాన్ పోచంపల్లి, జూన్ 17 (జనంసాక్షి):** మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గుర్తింపు నిబంధనలు, అర్హత కలిగిన ఉపాధ్యాయుల నియామకం, విద్యార్థుల భద్రత, మౌలిక వసతులు, ఫీజుల నియంత్రణ వంటి అంశాల్లో అనేక లోపాలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అర్హతలు లేని టీచర్లతో బోధన..?**

తక్కువ వేతనాల కోసం అర్హతలు లేని వ్యక్తులను ఉపాధ్యాయులుగా నియమిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థుల సంఖ్యకు తగిన బోధనా సిబ్బంది లేకపోవడం, సబ్జెక్టు నిపుణులు అందుబాటులో లేకపోవడం వల్ల విద్యా ప్రమాణాలు దిగజారుతున్నాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ విద్యాశాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఫీజుల పేరిట దోపిడీ..?**

ప్రభుత్వ మార్గదర్శకాలను పక్కనబెట్టి అడ్మిషన్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంలు, రవాణా తదితర పేర్లతో తల్లిదండ్రుల నుంచి భారీగా వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫీజుల నియంత్రణపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం యాజమాన్యాలకు వరంగా మారిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**క్రీడలకు తాళం.. చదువులకే పరిమితం..!**

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన క్రీడలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అనేక పాఠశాలల్లో పీఈటీలు లేకపోవడం, ఆటస్థలాలు లేకపోవడం, క్రీడా సామగ్రి అందుబాటులో లేకపోవడం వల్ల పిల్లలు కేవలం మార్కుల యంత్రాలుగా మారుతున్నారనే ఆవేదన వ్యక్తమవుతోంది.

**అధికారుల నిర్లక్ష్యమా..? లేక ముడుపుల ప్రభావమా..?**

మండలంలో ఇన్ని ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ కఠిన చర్యలు లేకపోవడం వెనుక అధికారుల నిర్లక్ష్యమా? లేక ముడుపుల వ్యవహారమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తనిఖీల పేరుతో పాఠశాలలను సందర్శించి మర్యాదలు స్వీకరించి వెనుదిరుగుతున్నారే తప్ప వాస్తవాలను వెలికితీయడంలో విఫలమవుతున్నారనే విమర్శలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

**ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి..!**

విద్యను వ్యాపారంగా మార్చి నిబంధనలను తుంగలో తొక్కుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రైవేట్ పాఠశాలలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ప్రత్యేక బృందాలతో సమగ్ర తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు తేలిన విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి. మండలంలోని అనేక ప్రైవేట్ పాఠశాలల్లో ఆటస్థలాలు, పీఈటీలు లేకపోవడంతో పాటు అర్హతలు లేని ఉపాధ్యాయులను నియమించి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే తల్లిదండ్రులను సమీకరించి మండల విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తాం.

**పి వై ఎల్ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి**
**పగడాల శివ**



## పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం

**సూర్యాపేట (జనంసాక్షి):** తాము చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థులు చేస్తున్న సేవలు అభినందనీయమని జడ్పీ బాయ్స్ హైస్కూల్ జీహెచ్ఎం గోలి పద్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆ పాఠశాలలో 1975-76 సంవత్సరం లో చదువుకున్న పూర్వ విద్యార్థులు సహకారంతో నిర్మించిన వంటగదిని ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం కొరకు నూతన గది నిర్మాణానికి పూర్వ విద్యార్థుల సహకరించడం అభినందనీయమని అన్నారు. తాము చదువుకున్న పాఠశాలలో మౌలిక వసతుల కొరకు పాఠశాలలో చదువుకున్న నాటి విద్యార్థుల సేవలు మరువలేనివి అన్నారు. ప్రతి ఒక్కరు తాము చదువుకున్న ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సహకారం అందించిన నాటి విద్యార్థుల గురువులు వెంకట్ రెడ్డి, కిషన్ రావు, పూర్వ విద్యార్థులు డాక్టర్ శరత్, శాస్త్రి, పోతుగంటి వెంకట లక్ష్మీనారాయణ, ఉప్పల రమేష్, రాజా, భాస్కర్, రహీం, వనమా ధనేష్, సురేష్, సాంబయ్య, ఉపేందర్ రావు, ఉప్పల వెంకట రమణ, ముత్తయ్య, టి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో స్వర్ణ కంచి జ్యువెలరీ అండ్ టెక్స్ టైల్స్ ప్రారంభం



**సూర్యాపేట (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్ణ కంచి జ్యువెలరీ అండ్ టెక్స్ టైల్స్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి ముఖ్య అతిథులుగా హాజరై స్వర్ణ కంచి జ్యువెలరీ అండ్ టెక్స్ టైల్స్ షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించి షోరూం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం షోరూంలోని వివిధ విభాగాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, నాయకులు ఆలేటి మాణిక్యం, బైరు దుర్గయ్య,షాపింగ్ మాల్ మేనేజ్మెంట్, డైరెక్టర్ విపుల్ గోయల్, మేనేజర్ వినయ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## తాజ్‌పూర్ పాఠశాలకు సరికొత్త వైభవం

### సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా పునఃప్రారంభ వేడుకలు



**భువనగిరి, జూన్ 17 (జనం సాక్షి)** భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పునఃప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని పచ్చతోరణాలతో అందంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని తలపించేలా ముస్తాబు చేశారు. సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ తన స్వంత నిధులతో పాఠశాలను పునరుద్ధరించి, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల ఫలితంగా ఈ విద్యా సంవత్సరంలో కొత్త అడ్మిషన్లు గణనీయంగా పెరిగినట్లు తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ నూతనంగా మంజూరైన ఆర్‌వో ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ప్రార్థన, ప్రతిజ్ఞ కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పాఠశాలను ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దామని, ప్రత్యేక డిజిటల్ క్లాసులు, నాణ్యమైన విద్యా వాతావరణం, మెరుగైన మౌలిక వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డా. ర్యాకల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మి బాలరాజ్, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్, ఏపీసీ చైర్‌పర్సన్ వరిగంటి రమ్య, అంగన్వాడీ టీచర్ ఊర్మిళ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి వ్యాసరచన పోటీల్లో కోదాడ విద్యార్థి ప్రతిభ



**కోదాడ,( జనంసాక్షి):** రాష్ట్ర స్థాయి సైన్స్ సంస్థలు పారిశ్రామిక పరిశోధన మండలి, జాతీయ భూ భౌతిక పరిశోధన సంస్థ సంయుక్తంగా మార్చి నెలలో ఆన్లైన్ ద్వారా వ్యాసరచన పోటీలు నిర్వహించాయి. ఆక్సిజన్-జీవ సహపరిణామ కథ" అనే అంశంపై పాఠశాల స్థాయి విద్యార్థులకు ఈ పోటీ నిర్వహించారు. కోదాడకు చెందిన తేజ విద్యాలయ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సి.హెచ్. లక్ష్మి నాగ ప్రణీత్ జాతీయ స్థాయిలో తృతీయ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమాదేవి అధ్యాపకులు అభినందించారు.

## విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేసిన వ్యక్తి అరెస్టు

### ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు శిక్షార్హమైన నేరాలు : ఎస్సై బి. సాయి ప్రశాంత్

**హాలియా, జూన్ 17 జనంసాక్షి:** హాలియా పోలీస్‌స్టేషన్ పరిధిలోని వీరయ్యనగర్‌లో విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్సై బి. సాయి ప్రశాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, కుటుంబ కలహానికి సంబంధిం చిన ఫిర్యాదు అందడంతో అత్యవసర సేవల విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడ మద్యం మత్తులో ఉన్న తురక రాంబాబు అనే వ్యక్తి పోలీసు సిబ్బందిపై దాడి చేసి వారి విధి నిర్వహణకు ఆటంకం కలిగించాడు. ఈ ఘటనలో ఒక హోంగార్డుకు స్వల్ప గాయాల య్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు హాలియా పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచి నట్లు ఎస్సై తెలిపారు. పోలీసులు ప్రజల భద్రత కోసం విధులు నిర్వహిస్తారని, వారి విధులకు సహకరించడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేయడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని హెచ్చరించారు.





# అంబులెన్స్ లో ప్రసవం

## భద్రాద్రి వంతెనపై మగబిడ్డకు జన్మనిచ్చిన తల్లి

**బూర్గంపహాడ్ జూన్ 17 (జనంసాక్షి)**
గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్లో భద్రాచలం తరలిస్తుండగా వంతెనపై మగబిడ్డకు తల్లి జన్మనిచ్చిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని సారపాక పంచాయతీ రామాపురం గ్రామానికి చెందిన గర్భిణి తులశమ్మకు పురిటినొప్పులు రావడంతో భర్త మహేష్, కుటుంబసభ్యులు 108 వాహన సిబ్బందికి సమాచారం అందించారు. రామాపురం చేరుకున్న 108 వాహన సిబ్బంది ఈఎంటీ జ్యోతి, పైలెట్ మేకల రామకృష్ణ తులశమ్మను వాహనంలో ఎక్కించుకుని భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళుతుండగా మార్గమధ్యలో భద్రాచలం-సారపాక వంతెనపై నొప్పులు అధికంకావడంతో అంబులెన్స్ను పక్కనే ఆపి ఈఎంటీ జ్యోతి సమయస్ఫూర్తితో వ్యవహరించి కాన్పు చేశారు. అయితే తులశమ్మకు ఇది రెండో కాన్పు కావడం...మగబిడ్డకు జన్మనివ్వడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఇద్దరినీ ఆసుపత్రికి తరలించి వైద్యపరీక్షలు నిర్వహించగా తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. 108 సిబ్బంది సకాలంలో స్పందించి కాన్పు చేయగా తులశమ్మకు సుఖప్రసవం జరగడంతో కుటుంబసభ్యులు, భర్త వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాజపురంలో ఘనంగా కాటమయ్య లింగాల ప్రతిష్ట

- గౌడ్ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా వేడుకలు
- మేళతాళాలు, జలబిందెలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు
- ఆలయ నిర్మాణానికి భూమి దానం చేసిన గ్రామ దాతలు
- ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 17 (జనంసాక్షి)**
అన్నపురెడ్డిపల్లి మండలంలోని రాజపురం గ్రామంలో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో కాటమయ్య లింగాల ప్రతిష్ట మహోత్సవం బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా ప్రారంభమైంది. ఉదయం తిరణపాకు కట్టి అర్చకుల ఆధ్వర్యంలో గ్రామస్థులు రాముడు చెరువు సమీపంలోని తాళ్ల వనం వద్దకు వెళ్లి కాటమయ్య, పోతురాజు, దైత, ముత్యాలమ్మ తల్లి లింగాలను ప్రత్యేక పూజలతో గ్రామానికి తీసుకువచ్చారు.గ్రామ మహిళలు జలబిందెలతో, యువకులు మేళతాళాలతో ముందుండగా కులదైవమైన కాటమయ్యకు ఘన స్వాగతం పలికారు. గ్రామ వీధుల గుండా నిర్వహించిన ఊరేగింపు భక్తి, ఆధ్యాత్మికతను ప్రతిబింబించింది. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.కాటమయ్య ఆలయ నిర్మాణం కోసం గ్రామానికి చెందిన కందుమళ్ళ నాగేశ్వరావు, సింహాచలం (స్వాతి) దంపతులు సుమారు రెండు కుంటల భూమిని దానం చేయడం విశేషం. ఆ స్థలంలో నూతన లింగాలను అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య, హోమగుండాల నడుమ ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గౌడ్ సంఘం అధ్యక్షుడు కంటే కృష్ణార్జునరావు, ఉపాధ్యక్షుడు మల్లెల వెంకటేశ్వరావు మాట్లాడుతూ గురువారం ఉదయం 10 గంటలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంటే రాఘవులు, కేశవరావు, పుల్లూరు వెంకటేశ్వరావు, పులిచర్ల రవి, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబులెన్స్ లో ప్రసవం



**గుర్రంపోడు, జూన్ 17 (జనంసాక్షి):**
108 అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి గర్భిణికి అంబులెన్స్లోనే సురక్షిత ప్రసవం నిర్వహించారు. ఎల్లమౌని గూడెం గ్రామానికి చెందిన జింకల అఖిలకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 సేవలను ఆశ్రయించారు.ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నొప్పులు తీవ్రతరమవడంతో అంబులెన్స్ను నిలిపిన ఈఎంటి వెలుగు సత్యనారాయణ ప్రసవం నిర్వహించారు. అఖిల పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు.సమయానికి స్పందించి తల్లీబిడ్డలను కాపాడిన ఈఎంటి సత్యనారాయణ, పైలట్ శ్రీనును కుటుంబ సభ్యులు అభినందించారు. విధి నిర్వహణలో అంకితభావం చూపిన సిబ్బందిని అధికారులు ప్రశంసించారు.

# ప్రభుత్వ బడిలో చేర్చండి

## ఇంటి,నీటి పన్ను సర్పంచ్ చెల్లింపు

**వలిగొండ,జున్ 17 (జనం సాక్షి )**
మండలంలోని ఏదుళ్ళగూడెం గ్రామ సభలో సర్పంచ్ మన స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులకు సంబంధించినటువంటి ఇంటి పన్ను , నీటిబిల్లు తన సొంత నిధుల నుంచి చెల్లిస్తానని తెలిపారు .కాబట్టి తల్లిదండ్రులు అందరు కూడా మన ఊరిపాఠశాల చేర్పించవలసిందిగా మనవి మీ పిల్లల యొక్క బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులుగా మేము తీసుకుంటాం అని అన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచి కొంతం శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ వార్డు సభ్యులు, మహిళా సంఘ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దందా..

# తల్లిదండ్రులు మోయలేని భారం

- అట్టహాసంగా ప్రైవేట్ పాఠశాలలు పునః ప్రారంభం...
- చదువు కన్నా పోటీ, జ్ఞానం కన్నా ర్యాంకులే లక్ష్యంగా మారాయి..
- లాభాల కోసం కాదు, విలువల కోసం నడిచే విద్యా వ్యవస్థ కావాలి
- తల్లిదండ్రుల కన్నీళ్లు, పిల్లల ఒత్తిడి పై వ్యాపారమా..?

**మణుగూరు, జూన్ 17 (జనంసాక్షి):**
అట్టహాసంగా ప్రైవేట్ పాఠశాలల పునఃప్రారంభం విద్యా వ్యాపారానికి మరో వేడుక..! కొత్త విద్యా సంవత్సరం మొదలవగానే ప్రైవేట్ పాఠశాలలు అట్టహాసంగా తలుపులు తెరుస్తున్నాయి. రంగురంగుల బ్యానర్లు, ఫ్లెక్సీలు, స్వాగతోత్సవాలు, డ్రమ్ బీట్లతో విద్యాలయాలన్నీ పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. కానీ ఈ అట్టహాసం వెనుక దాగి ఉన్న నిజం ఏమిటి? ఇది నిజంగా విద్యా ఉత్సవమా, లేక తల్లిదండ్రుల జేబులపై మరోసారి దాడి చేయడానికి వేసిన రంగుల తెరనా?పాఠశాల తెరుచుకునే ముందు నుంచే ఫీజుల పేరుతో తల్లిదండ్రులకు షాక్లు మొదలవుతున్నాయి. ట్యూషన్ ఫీజు, ఎగ్జామ్ ఫీజు,డెవలప్మెంట్ ఫీజు, స్మార్ట్ క్లాస్ ఫీజు, యాక్టివిటీ ఫీజు, యూనిఫాం, బుక్స్, బస్సు ఛార్జీలు? ఇలా పేర్లు మారినా భారమంతా తల్లిదండ్రులపై మోపుతున్నారు. "నాణ్యమైన విద్య" అనే మాటను ముందు పెట్టి, విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చేశారు.

**భారం మోస్తున్న బాల్యం:**
పిల్లల భవిష్యత్తు పేరుతో భయపెట్టి, "మా స్కూల్లో చేర్చకపోతే మీ పిల్ల వెనుకబడిపోతాడు" అనే మానసిక ఒత్తిడి సృష్టిస్తున్నారు. ఎల్కేజీ నుంచే ఐఐటీ, నీట్ కలలు చూపిస్తూ, చిన్నారుల భుజాలపై అసాధ్యమైన భారాన్ని మోపుతున్నారు. చదువు కన్నా పోటీ, జ్ఞానం కన్నా ర్యాంకులే లక్ష్యంగా మారాయి. ఒక విద్యార్థి వయసు జ్ఞాన స్థితి ఎంత ఉందో అంత భారం వేయాలి ఒత్తిడి తగ్గించే విద్యా విధానం తీసుకు రావాలి. స్వేచ్ఛ లేని విద్య వారికి ఉపయోగం లేదనే గ్రహించాలి. ఒక తరగతి గదిలో ఒక్కరికి ఇద్దరికీ మాత్రమే ర్యాంకులు వస్తాయి మిగతా 38 మంది పరిస్థితి ఏమిటి? వాళ్లు కూడా ఫీజు చెల్లిస్తున్నారు కదా..! ఇది ప్రతి తల్లిదండ్రి ఆలోచించాల్సిన విషయం..

**ఫీజుల నియంత్రణ ఎక్కడ?**
ఇదంతా జరుగుతుంటే నియంత్రణ ఎక్కడ? ప్రభుత్వ నిబంధనలు పుస్తకాలకే పరిమితమవుతున్నాయి. ఫీజుల నియంత్రణ కమిటీలు ఉన్నా, అమలు మాత్రం కనిపించదు. అధికారుల పర్యవేక్షణ లోపం తల్లిదండ్రులకు శాపంగా మారింది. ప్రభుత్వ పాఠశాలలను బలహీనంగా చూపిస్తూ, ప్రైవేట్ పాఠశాలలు తమ అట్టహాసాన్ని పెంచుకుంటున్నాయి. తల్లిదండ్రులు అప్పులు ఎక్కువై తలదించుకుంటున్నారు. విద్య అంటే వ్యాపారం కాదు అది ఒక బాధ్యత, ఒక సామాజిక కర్తవ్యం. పిల్లల మేధస్సు, మనసు వికసించేందుకు కావాల్సింది భయం కాదు, భరోసా. అట్టహాసాలు కాదు, నాణ్యత. లాభాల కోసం కాదు, విలువల కోసం నడిచే విద్యా వ్యవస్థ కావాలి. ప్రైవేట్ పాఠశాలల పునఃప్రారంభం అట్టహాసంగా జరగొచ్చు. కానీ ఆ అట్టహాసం వెనుక తల్లిదండ్రుల కన్నీళ్లు, పిల్లల ఒత్తిడి దాగి ఉండకూడదు. ఇప్పటికైనా ప్రభుత్వం కఠినంగా జోక్యం చేసుకొని, విద్యను వ్యాపారం నుంచి విముక్తం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. లేకపోతే? ఈ అట్టహాసం చివరికి విద్యా వ్యవస్థకే శోభ

**ప్రైవేట్ పాఠశాల భరోసా ఎలా ఇస్తారు..?**
"ఇంగ్లీష్ మీడియం, స్మార్ట్ క్లాస్, డిజిటల్ బోర్డులు, యాప్లు, డైలీ రిపోర్టులు ఎల్కేజీ నుంచే ఐఐటీ నీట్ ఫౌండేషన్"మాట్లాడే ఇంగ్లీష్ గ్యారెంటీ"ప్రత్యేక స్పోకెన్ ఇంగ్లీష్ పీరియడ్స్, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ కోడింగ్, రోబోటిక్స్, ఏ వన్ క్లాసులు,"21వ శతాబ్దపు స్కిల్స్" అనే నినాదం గ్లోబల్ స్టాండర్డ్స్ అని ప్రచారం క్రమశిక్షణ, యూనిఫాం, టైమ్ టేబుల్అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు పరీక్షలపై ప్రత్యేక దృష్టి ప్రైవేట్ పాఠశాలలు భరోసా ఇస్తున్నాయా? లేదా భరోసా పేరుతో వ్యాపారం చేస్తున్నాయా? భవనాలు, బ్యానర్లు, టెక్నాలజీ భరోసా కాదు. ఉపాధ్యాయుల నాణ్యత, పిల్లలపై ఒత్తిడి లేకుండా నేర్పే విధానం, విలువలతో కూడిన విద్యే నిజమైన భరోసా...



## లోక్ ఆడాలాత్ ను సద్వినియోగం చేసుకోండి పోలీస్ కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 17 (జనంసాక్షి)**
జూన్ 20 వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న కక్షలు పెంచుకుని... ఆర్థిక భారంతో పాటు సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఇరువైపుల సమ్మతితో సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం ఢ కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని సూచించారు.

## గుర్తుతెలియని మహిళకు అన్నం ఫౌండేషన్ అంత్యక్రియలు



**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఖమ్మం రైల్వే పోలీస్ పరిధిలోని దానవాయిగూడెం ప్రాంతంలో మూడో లైన్ రైల్వే పట్టాల పక్కన గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైన విషయం తెలిసిందే. సుమారు 40 ఏళ్ల వయస్సు గల ఆ మహిళ మృతదేహాన్ని రైల్వే పోలీసులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి భద్రపరిచారు. అయితే మృతదేహాన్ని గుర్తించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో, రైల్వే పోలీసులు పోస్టుమార్టం అనంతరం అంత్యక్రియల నిర్వహణ కోసం అన్నం ఫౌండేషన్‌కు సమాచారం అందించారు. దీంతో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది ఆసుపత్రికి చేరుకుని, రైల్వే పోలీసులు మరియు వైద్య సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వీకరించారు. అనంతరం తెల్ల వస్త్రంలో చుట్టి, పూలమాలలతో నివాళులర్పించి నగరంలోని బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనకు ఎమ్మెల్యే కోరం కనకయ్య రాక

**ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన గృహప్రవేశం ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ,రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**





**కామేపల్లి,జూన్ 17 (జనంసాక్షి):**
కామేపల్లి మండల పరిధిలోని కొత్తలింగాల గ్రామం పంచాయితీ యందు గురువారం నాడు ఉదయం 10 గంటలకు జరగబోయే ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన గృహప్రవేశం కార్యక్రమంకు ముఖ్య అతిధిగా ఇల్లందు నియోజక వర్గం ఎమ్మెల్యే కోరం కనకయ్య.తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర ఇందిరమ్మ ప్రజా పాలన ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టేందుకు విచేస్తున్నారు,అని ఈ సందర్భంగా కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు ఈ సందర్భంగా బుధవారం కొత్తలింగాల క్రాస్ రోడ్ లో విలేకరులతో మాట్లాడుతూ వారు అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నాయకులు, యువజన సంఘాల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు. సేవదల్ నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు పాలకవర్గ సభ్యులు,మాజీ సొసైటీ డైరెక్టర్ ఎంపీటీసీ జడ్పిటిసి సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో భారీ ఎత్తున తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయగలరని. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు తెలిపారు

## ట్రాక్టర్ ట్రక్కు చోరీ కేసులో నిందితుల అరెస్ట్



**అశ్వరావుపేట జూన్,17 (జనంసాక్షి):**
అశ్వరావుపేట మండలం నారాయణపురం గ్రామంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు ఈరోజు మధ్యాహ్నం చోరీకి పాల్పడిన నిందితులను అశ్వరావుపేటలోని పాపిడి గూడెం రోడ్ శివారులో వాహన తనిఖీ చేస్తుండగా పట్టుకొని విచారించగా వారి వివరాలు
కట్టూరి సుందర బాబు, పి అంకంపాలెం గ్రామం, జిలుగుమిల్లి మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,జక్కుల చిన్ని అలియాస్ నాగేశ్వరరావు, నారాయణపురం గ్రామం, అశ్వరావుపేట మండలం, నరదల ప్రసాద్, నారాయణపురం గ్రామం అనివీరు ముగ్గురు గత కొంతకాలంగా తమ జల్సాలకు అలవాటు పడి, ఆర్థిక పరిస్థితులు బాగాలేనందున ఎక్కడైనా ఒంటరిగా పార్క్ చేయబడిన ట్రాక్టర్ విడిభాగాలు దొంగలిస్తున్నారని, అట్టి దొంగలించిన వాటిలో ఈరోజు బత్తుల నాగేశ్వరరావుకు చెందిన ట్రాక్టర్ టైర్లను సత్తుపల్లి పట్టణం లో ఎవరికైనా అమ్మేసి డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని అంకంపాలెం గ్రామం లోని ఒక పామాయిల్ తోటలో నుండి దాచి ఉంచిన టైర్లను తన ట్రాక్టర్ ఇంజన్ తో పాటుగా బయటకు తీసి అశ్వరావుపేట మీదుగా సత్తుపల్లి వెళ్లే క్రమంలో పాపిడి గూడెం మీదుగా అశ్వరావుపేటలోకి వస్తుండగా అక్కడే వాహన తనిఖీ చేస్తున్న ఎస్సై యాయాతి రాజు వారిని పట్టుకొని విచారించగా వారు నేరం ఒప్పుకొని, దొంగలించబడిన ట్రక్కుతో పాటు మరో ట్రాక్టర్ యొక్క టైర్లను అదే విధంగా డబల్ బ్లేడ్ డిస్క్ ను కూడా దొంగలించినారని చెప్పి నేరం ఒప్పుకోగా నిందితుల వద్ద నుండి అట్టి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత నిందితులను దమ్మపేట మెజిస్ట్రేట్ ముందు రిమాండ్ నిమిత్తం హాజరు పరచడమైనది.



## సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా పదోన్నతి పొందిన రామోజీ రమేష్‌కు ఘన సత్కారం

**అశ్వరావుపేట, జూన్ 17 (జనంసాక్షి):**
ఖమ్మం రీజినల్ ఇంటెలిజెన్స్ విభాగంలో సేవలందించిన శ్రీ రామోజీ రమేష్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ)గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయనను అన్వేషణ రిపోర్టర్, మహాత్మ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జల్లిపల్లి దేవరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండల పరిధిలోని వినాయకపురంలో ఉన్న శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయం, గుబ్బల మంగమ్మ అమ్మవారి దేవస్థానాలను రామోజీ రమేష్ కుటుంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఖమ్మం రీజియన్‌కు చెందిన వివిధ హోదాల్లోని అధికారులు కూడా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ ఇంటెలిజెన్స్ ఇన్‌చార్జి నున్నా శ్రీనివాసరావు, ఫీల్డ్ అధికారులు విజయ్‌కుమార్, శరత్, కృష్ణారావుతో పాటు వివిధ మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి కలెక్టర్ దివాకర



**ఖమ్మం, జూన్ 17 (జనంసాక్షి):**
అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధ వారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహిం చిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ఈ నెల 25 నుంచి ప్రారంభం కానుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలని రాజకీయ పార్టీలకు సూచించారు. ఇంటింటి ఎన్యుమరేషన్‌లో బీఎల్వోలు, బీఎల్ఏలు పాల్గొని అర్హుల వివరాలు సేకరించాలని చెప్పారు. ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ కోరారు.

### భారీ వర్షాలు, నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి సీపీ సునీల్ దత్



**ఖమ్మం, జూన్ 17 (జనంసాక్షి):**
జిల్లాలో రానున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పోలీసు యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు, నకిలీ విత్తనాల విక్రయాల నివారణపై జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.గతంలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న వంతెనలు, కల్వర్టులు, చెరువులు, కుంటల పరిసర ప్రాంతాలను పరిశీలించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముంపు, లోతట్టు ప్రాంతాల ప్రజలకు తక్షణ సహాయం అందేలా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా మున్సిపల్ తదితర శాఖలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్న సీపీ, ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తక్కువ ధరలకు ఆశపడి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుంచి విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు.నకిలీ విత్తనాల విక్రయం జరిగినట్లు తెలిసిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మార్కెట్‌లో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు టాస్క్‌ఫోర్స్ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేపడతాయని తెలిపారు.

## కల్తీ విత్తనాలను అరికట్టి కాంప్లెక్స్ ఎరువులను ఆన్లైన్లో సంబంధం లేకుండా రైతులకు అందించాలి

**రైతు సంఘం మండల కార్యదర్శి బింగి రమేష్**



**తిరుమలాయపాలెం జూన్ 17 (జనంసాక్షి)**
కల్తీ విత్తనాలను అరికట్టాలి కాంప్లెక్స్ ఎరువులను ఆన్లైన్లో సంబంధం లేకుండా రైతులకు ఇవ్వాలి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యం లో తహసిల్దార్ కి వినతి పత్రం అందించినట్లు రైతు సంఘం మండల కార్యదర్శి బింగి రమేష్ తెలిపారు తిరుమలాయపాలెం మండలంలో వ్యవసాయ సీజన్ ప్రారంభం అయినందున రైతులకు కల్తీ లేని విత్తనాలను సప్లై చేయాలని నకిలీ విత్తనదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో గారికి మెమొరోనా సమర్పించడం జరిగింది . రైతు సంఘం మండల కార్యదర్శి బింగి రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ లో నకిలీ విత్తనాల పేరిట మోసం చేస్తున్న డీలర్ల పై చర్య తీసుకోవాలని యూరియా కాంప్లెక్స్ ఎరువులను ఆన్లైన్లో సంబంధం లేకుండా మందులు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు పుల్లూరి నాగేశ్వరరావు మద్దినేని శ్రీనివాసరావు జానయ్య వెంకన్న డి నిర్మల్ రావు వీరన్న విజయ పాల్ రెడ్డి కొత్తపల్లి దామోదర్ రెడ్డి చిగురుపాటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప సేవకు నూతన సారథులు

## అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఖమ్మం జిల్లా కమిటీ నియామకం

**ఖమ్మం, (జనంసాక్షి) :**



అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాంౘ్ర రామ ప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా నూతన కమిటీని నియమించారు. జిల్లా అధ్యక్షుడిగా అన్నారపు నాగ రామాచారి, ఉపాధ్యక్షుడిగా ఊర్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా బజ్జూరి రమణారెడ్డి, ప్రచార కార్యదర్శిగా శీలం గోపాల్‌రెడ్డిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతలను అయ్యప్ప స్వామి సేవకు అంకితం చేస్తామని, భక్తుల సంక్షేమం కోసం సమితిని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజర్ పగడాల కిషోర్, మాజీ జిల్లా అధ్యక్షుడు అల్లిక రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహారావు, పట్టణ అధ్యక్షుడు బందు అరుణ్, సభ్యులు హరికిషన్, నగిశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రక్రియలో బిఎల్ఏల పాత్ర అత్యంత కీలకం

**మధిర, జూన్ 17 (జనంసాక్షి):**

మధిర పట్టణంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏలకు శిక్షణ శిబిరం నిర్వహించబడింది. ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీనుబాబు మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో బిఎల్ఏల పాత్ర అత్యంత కీలకమని, ఓటరు జాబితాల పరిశీలన, సవరణలు, అభ్యంతరాల నమోదు, అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో చేర్చే విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పని చేస్తూ, పార్టీ బలోపేతానికి ప్రతి బిఎల్ఏ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు తోడ్పడాలని తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు , మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్ , జిల్లా నాయకులు కర్నాటి రామారావు,చిట్టిబాబు కాంగ్రెస్ పార్టీ, బిఎల్ఏలు పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం



**జనంసాక్షి, మిర్యాలగూడ :**

మహిళా అదృశ్యం అయిన సంఘటన మిర్యాలగూడ మండల పరిధిలో చోటు చేసుకున్నది. మిర్యాలగూడ రూరల్ ఎస్సై ఎం. లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మైసమ్మ కుంట తండా కి చెందిన 39 సంవత్సరాల వయస్సు కలిగిన బాణావత్ శాంతి ఈ నెల 15 వ తేదీ సాయంత్రం నుండి ఇంటినుండి ఎటో వెళ్ళిపోయి తిరిగి ఇంటికి రాలేదు. ఈమె పట్టణం లోని రాయల్ ఫుడ్ కోర్ట్ లో పనిచేస్తున్నది. ఆమె కుమారుడు బాణావత్ స్వామి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. 39 సంవత్సరాల వయసు కలిగి ఉండి, 5.2అడుగుల ఎత్తు కలిగి ఎరుపు రంగులు కలిగి ఉండి ఇంటినుండి వెళ్ళేటప్పుడు పంజాబీ డ్రెస్ ధరించి ఉన్న ఈమె ఆచూకి తెలిసిన వారు మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ కి తెలియజేయగలరని అన్నారు.

# పేద విద్యార్థులకు మేలు జరిగేలా ప్రభుత్వ విద్యాసంస్కరణలు ఉండాలి

## పి ఆర్ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు

**మధిర, జూన్ 17 (జనంసాక్షి):**




పి.ఆర్.టీ.యూ ఆధ్వర్యంలో 2026 సంఘ సభ్యత్వ జనరల్ ఫండ్ క్యాంపెయిన్ ను చేపట్టినట్లు మధిర మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్ పేర్కొన్నారు. మండలంలో చిలుకూరు,ఖమ్మంపాడు, దెందుకూరు, ఇల్లూరు, మడుపల్లి,మహదేవపురం, మధిర టౌన్ పాఠశాలలు తదితర పాఠశాలల్లో మొదటిరోజు క్యాంపెయిన్ నిర్వహించామని పేర్కొన్నారు. ఈ క్యాంపెయిన్ లో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా రంగంలో సంస్కరణలు తీసుకు రావడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని దానిలో భాగంగానే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు పాఠశాలల కుదింపు వంటి కార్యక్రమాలతో ముందుకు పోతుందని అయితే ప్రభుత్వం చేపట్టే విద్యా సంస్కరణలు ప్రభుత్వ పాఠశాలల మనుగడకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న లక్ష లాదిమంది విద్యార్థులకు మేలు చేకూరేలా ఉండాలని ప్రభుత్వం తీసుకుంటున్న విద్యా సంస్కరణలలో మేధావులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘ నాయకుల సూచనలను పరిగణలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా ఉపాధ్యాయు లంతా వేసవి సెలవుల్లో బడి బాటలో పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. వేసవిలో సెన్సెస్ డ్యూటీలో పాల్గొని విజయవంతం చేసిన ఉపాధ్యా యులందరికి జిల్లాశాఖ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. క్యాంపెయిన్ లో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సి హెచ్ వి రవికుమార్ రాష్ట్ర బాధ్యులు డి.వెంకటేశ్వరరావు ఎస్ కె మదార్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్ నాయకులు కొలగాని ప్రసాదరావు తెల్ల మేకల శ్రీనివాసరావు ఎల్. అప్పారావు టీ.అజయ్ కుమార్ ఎం.నాగేశ్వరరావు మేడిశెట్టి కృష్ణారావు రుద్రపోగు శ్రీనివాస్, మహ్మద్ చిన్న వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్ ప్రభుత్వ పాఠశాలలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

**బూర్గంపహాడ్ జూన్ 17 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో మండలంలో ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంఈవో యదుసింహరాజు బుధవారం తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆధారనమోదు కేంద్రం ఏర్పాటు చేశామని ఈ నమోదు కేంద్రాలను విద్యార్థులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 34 ఆధార్ నమోదు కేంద్రాలు ఉన్నాయని.. ప్రతి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో వీటిని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. ఆధారనమోదు కేంద్రంలో డెమోగ్రఫిక్, బయోమెట్రిక్, మ్యాండటరీ బయోమెట్రిక్, న్యూ ఎన్రోల్మెంట్ (కొత్త ఆధార్) సేవలు అందుబాటులో ఉంటాయని, 5 ఏళ్లు, 15 ఏళ్లు దాటిన పిల్లలు, పెద్దలు వేలిముద్రల ద్వారా అప్డేట్ ఖచ్చితంగా చేసుకోవాలని సూచించారు.






# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

**ఖమ్మం, (జనంసాక్షి) :**

రాష్ట్రవ్యాప్తంగా మూసివేసిన 23 వేల ప్రభుత్వ పాఠశాలలను వెంటనే పునఃప్రారంభించాలని పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు జి. మస్తాన్ డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్?మిల్క్ పథకాన్ని అమలు చేయడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అనుమతులు లేకుండా నడుస్తున్న, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు గోపి, గాంధీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లిలో రూ.1.73 కోట్ల పనులకు శంకుస్థాపనలు

**ములకలపల్లి (జనంసాక్షి):**





ములకలపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృత పర్యటనములకలపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయన పర్యటనలో శంకుస్థాపనలు, బడిబాట కార్యక్రమాలు, అక్షరాభ్యాసం, పట్టాల పంపిణీ, పరామర్శలు ప్రధానంగా చోటుచేసుకున్నాయి. మొత్తం రూ.1.73 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు నిర్వహించారు. కొత్తగంగారం డబుల్ బెడ్‌రూమ్ గృహాల సమీపంలో రూ.17 లక్షల వ్యయంతో సైడ్ గైడ్‌వాల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జగన్నాథపురం పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి, గ్రామంలోని రెండు గ్రామ సమాఖ్య భవనాలకు, ఎస్సీ కాలనీలో పాఠశాల ప్రహరీ గోడకు శంకుస్థాపనలు నిర్వహించారు. అదేవిధంగా రాజాపురం పాఠశాల ప్రహరీ గోడ, మూకమామిడి బీటీ రోడ్డు, రింగురెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ, ములకలపల్లి పంచాయతీ పరిధిలో రైతుల పొలాలకు వెళ్లే మట్టి రోడ్డు, గొల్లగూడెం మరియు విజయపురి కాలనీ ప్రాథమిక పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. వెల్కమ్‌వారి గుంపులో 13 ఇందిరమ్మ గృహాలకు, తాళ్లపాయ పంచాయతీలోని 14 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు పట్టాలు పంపిణీ చేశారు. గొల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. పర్యటనలో భాగంగా జగన్నాథపురంలో ఇటీవల మరణించిన నాయుడు అలివేలు, ఇనుకుర్తి రాజారావు కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మూకమామిడి గ్రామంలో వేముల ఉమారాణి కుటుంబాన్ని, ములకలపల్లిలో దశదినకర్మ జరుగుతున్న పువ్వాడ నాగేశ్వరరావు కుటుంబాన్ని సందర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జహీరుద్దీన్, జిల్లా నాయకులు బత్తుల అంజి, తాండ్ర ప్రభాకర్‌రావు, పెటేటి నరసింహారావు, ఈర్ల రామ్మోహన్‌రావు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యర్థాల నిర్వహణ చేపట్టాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
పట్టణాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను మరింత పటిష్టం చేసి, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. పట్టణ పారిశుద్ధ్యం , వ్యర్థాల నిర్వహణలో ఎలాంటి అలసత్వం సహించబోమని స్పష్టం చేశారు.బుధవారం కలెక్టరేట్ లో జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో ఎండ్-టు-ఎండ్ వ్యర్థాల సేకరణ, శానిటేషన్ ప్లాన్ అమలుపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మున్సిపాలిటీ వద్ద శానిటేషన్ ప్లాన్‌కు సంబంధించిన సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, రీసైక్లింగ్ ప్రక్రియలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.
సూర్యాపేట మున్సిపాలిటీలో ప్రస్తుతం చెత్త సేకరణ విధానాన్ని సుప్రీంకోర్టు నిబంధనలకు అనుగుణంగా నాలుగు విభాగాలుగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.గతంలో పొడి, తడి చెత్తను మాత్రమే వేరు చేసేవారని, ప్రస్తుతం కొత్త మార్గదర్శకాల ప్రకారం పొడి చెత్త, తడి చెత్త, శానిటరీ వ్యర్థాలు, స్పెషల్ కేర్ వ్యర్థాలు వేర్వేరుగా సేకరిస్తున్నట్లు తెలిపారు.చెత్త వర్గీకరణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు వార్డు సభలను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.
ప్రస్తుతం సూర్యాపేటలో సుమారు 80 శాతం మేర చెత్తను వర్గీకరించి విజయవంతంగా సేకరిస్తున్నట్లు అధికారులు సమావేశంలో వివరించారు.ప్రతి వార్డులో చెత్త సేకరణ వాహనాలు అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.పొడి, తడి చెత్త కలవకుండా వాహనాల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.
పట్టణంలో సేకరించిన వ్యర్థాల ప్రాసెసింగ్ కోసం రెండు డంపింగ్ యార్డులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇళ్ల నుంచి సేకరించిన వ్యర్థాలను జమ్మిగడ్డ యార్డుకు తరలించి అక్కడ ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ షెడ్డులో రీసైక్లింగ్ ప్రక్రియ చేపడుతున్నట్లు వివరించారు.తడి చెత్త నుంచి వర్మీ కంపోస్ట్ తయారు చేస్తున్నట్లు తెలిపారు.పొడి వ్యర్థాల్లోని గాజు సీసాలు, ప్లాస్టిక్ వంటి స్క్రాప్ పదార్థాలను వేరు చేసి తరలించే బాధ్యతను ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించినట్లు అధికారులు వివరించారు. ఈ విధానంతో సూర్యాపేట మున్సిపాలిటీకి సంవత్సరానికి సుమారు రూ.7 లక్షల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు.ప్రతి డంప్‌యార్డ్‌కు ప్రత్యేక ఇన్‌ఛార్జ్ అధికారిని నియమించాలని, సేకరించిన ప్రతి వ్యర్థం రీసైక్లింగ్ లేదా శాస్త్రీయ డిస్పోజల్‌కు చేరేలా పూర్తి వ్యవస్థ రూపొందించాలని ఆదేశించారు.తడి చెత్త, కూరగాయల వ్యర్థాల శాశ్వత పరిష్కారానికి బయో మిథనేషన్ ప్లాంట్లు అత్యంత ఉపయోగకరమని తెలిపారు. వీటి ద్వారా ఉత్పత్తి అయ్యే గ్యాస్‌ను వంట అవసరాలకు, వైకుంఠ ధామాల్లోని ఇన్సినరేటర్ల నిర్వహణకు వినియోగించవచ్చని సూచించారు.సూర్యాపేట, కోదాడ మున్సిపాలిటీల్లో మార్కెట్ ప్రాంతాల సమీపంలో బయో మిథనేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.ప్రస్తుతం రోజుకు సుమారు ఒక టన్ను వరకు ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించి పూర్తిస్థాయిలో ప్రాసెస్ చేస్తున్నట్లు సమావేశంలో వెల్లడించారు.ఈ ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగానికి సిమెంట్ ఫ్యాక్టరీలు, పవర్ ప్లాంట్లతో ఒప్పందాలు కుదుర్చుకోవాలని సూచించారు.ప్లాస్టిక్ వ్యర్థాలను సిమెంట్ భట్టీలలో ప్రత్యామ్నాయ ఇంధనంగా వినియోగించడంతో పాటు తారు రోడ్ల నిర్మాణంలో మిశ్రమంగా ఉపయోగించేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు.రవాణా ఖర్చులు తగ్గించే దిశగా సూర్యాపేట, కోదాడ మున్సిపాలిటీలు సంయుక్తంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకునేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీసీ కెమెరాలు.. రక్షణ నేత్రాలు

**చింతపల్లి, జూన్ 17(జనంసాక్షి)**
ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామానికి రక్షణ నేత్రాలుగా ఉపయోగపడుతాయని చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి అన్నారు..చింతపల్లి మండలం వింజమూరు గేట్ ధైర్యపురి తండ వద్ద ఐదు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.
ఎస్సైమాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడుతాయన్నారు. గ్రామ పాలకవర్గాలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నేరాలు జరిగినప్పుడు కెమెరాల ద్వారా గుర్తించడం సులభమవుతుందన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తోందని, పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.. ఈ కార్యక్రమంలో ధైర్యపురి తండ సర్పంచ్, వాంకుడోత్ అనిత దాస్ నాయక్, మాజీ సర్పంచ్ బాల్ సింగ్ నాయక్, బిచ్చ నాయక్, వార్డ్ మెంబర్ మహమూద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామచంద్రస్వామి వారి మాస కళ్యాణం

సూర్యాపేట (జనంసాక్షి):జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో పునర్వసు జన్మ నక్షత్ర సందర్భంగా బుధవారం స్వామి వారి మాస కళ్యాణంను దేవాలయ అర్చకులు దరూరి సింగరాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకం నిర్వహించారు.పట్టు వస్త్రాలతో అలంకరింపజేసి, వివిధ రకాల పూలతో అలంకారం చేసి వివిధ రకాల పండ్లతో నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీవేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నకిరెకంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్,ఈగ వెంకటేశ్వర్లు, వీరవెల్లి రామ్మూర్తి, కక్కిరేణి విజయ్, శీలా శంకర్, సోమా సుమన్, గోదాదేవి, మౌనిక, ప్రసన్న, రేణుక, హేమలత, స్వాతి, అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, గోమఠం రాఘవాచార్యులు, తిరుమల ప్రతీక్ తదితరులు పాల్గొన్నారు.

# కూలీల సొమ్ముతో విందులా?

**ఉపాధి వనభోజనాల్లో వసూళ్ల కలకలం**

**కల్వలపాలెంలో ఉపాధి వనభోజనాల వెనుక వసూళ్ల పర్వం?**

**కూలీల పొట్టకొట్టి పైసల వసూలు పలువురి అనుమానాలు**

**అధికారి సమక్షంలోనే తతంగం మండిపడుతున్న స్థానికులు**



**మాడుగులపల్లి,జూన్ 17 ( జనం సాక్షి):**
మండల పరిధిలోని కల్వలపాలెం గ్రామంలో ఉపాధి హామీ కూలీల కోసం నిర్వహించిన వనభోజన కార్యక్రమం తీవ్ర వివాదానికి, పలు అనుమానాలకు దారితీస్తోంది ఎండనక, వాననక రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కూలీల సంపాదనపై కొందరు కన్నేశారు ఎక్కడ లేని విధంగా ఇక్కడ కూలీల దగ్గరే బలవంతంగా పైసలు వసూలు చేసి ఈ వనభోజనాలు నిర్వహించడంపై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి

**వసూళ్ల వెనుక ఆంతర్యమేమిటి?**
సాధారణంగా కార్తీక మాసంలోనో లేదా పండుగలకో ఎవరికి వారు ఇళ్ల నుంచి వంటలు తెచ్చుకుని వనభోజనాలు చేసుకోవడం ఆనవాయితీ కానీ కల్వలపాలెంలో ఉపాధి హామీ కూలీల నుంచి తలా ఇంత అని పైసలు వసూలు చేసి, ఆ డబ్బులతో విందు భోజనాలు ఏర్పాటు చేయడం వెనుక అసలు కథ ఏంటనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి నిరుపేద కూలీల కష్టార్జితం నుంచి ఇలా డబ్బులు వసూలు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని, దీని వెనుక ఎవరి హస్తం ఉందనే చర్చ నడుస్తోంది. కూలీలను భయపెట్టి లేదా మాయమాటలు చెప్పి ఈ వసూళ్లకు పాల్పడ్డారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి

**అధికారి సమక్షంలోనేనా?**
ఈ వసూళ్ల వనభోజన కార్యక్రమానికి మండల ఏపీఓ శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకావడం మరింత చర్చనీయాంశంగా మారింది కూలీల సంక్షేమాన్ని చూడాల్సిన అధికారి, ఇలా వారి దగ్గరే పైసలు వసూలు చేసి పెట్టిన భోజనానికి ఎలా హాజరవుతారని, దీనికి ఆయన మద్దతు ఉందా అని పలువురు ప్రశ్నిస్తున్నారు కూలీల నుంచి డబ్బులు వసూలు చేస్తుంటే అధికారులు ఎందుకు నివారించలేకపోయారని, పైగా అందులో పాల్గొని ఎలా సమర్థిస్తారని స్థానికులు మండిపడుతున్నారు పేద కూలీల సొమ్ముతో విందులు చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతుండగా, దీనిపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరపాలని, కూలీల నుంచి వసూలు చేసిన సొమ్ముపై స్పష్టత ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# మాయ కంపెనీ లీలలు

## ఫైవ్ స్టార్ రేటింగ్ కోసం తంటాలు

**□ఆడిట్ బృందం కంటపడకుండా రసాయన వ్యర్థ లారీ ట్యాంకర్లను దాచిన యాజమాన్యం**
**□ప్రజల ప్రాణాలతో చెలగాటం**



**మేళ్లచెరువు జనం సాక్షి**
మై హోం సిమెంట్స్ దొంగ దాపరికం మంగళవారం మళ్లీ ఒకటి బయటపడింది. ఈ సిమెంట్ కంపెనీలో నిబంధనలకు విరుద్ధంగా రసాయన వ్యర్థాలను సిమెంటు ఉత్పత్తిలో వినియోగించడం పరిపాటయింది. ఇలాగే మంగళవారం సాయంత్రం మహా సిమెంట్స్ కంపెనీకి వచ్చిన రసాయన వ్యర్థాల ట్యాంకర్లను దారి తప్పించారు. వేపల మాదారం రోడ్డులో కంపచెట్ల మాటున దాదాపు 20 ట్యాంకర్లను దాచిపెట్టారు. ఇన్నాళ్లు లేనిది ఇప్పుడు దాచటమేంటని అనుకుంటున్నారా అసలు వ్యవహారం ఇప్పుడు చూడండి. ఈ మైహోమ్ సిమెంట్స్ వారు సిమెంటు ఉత్పత్తి కోసం అవసరమైన క్లింకర్ ను మన్నించేందుకు బొగ్గుతోపాటు వ్యర్థ రసాయనాలను వినియోగిస్తుంది. హైదరాబాద్ చుట్టూ ఉన్న ఫార్మా కంపెనీలలో రసాయన వ్యర్థాలను ట్యాంకర్ల ద్వారా రప్పిస్తున్నారు. కారణమేదో గాని నిత్యం పదుల సంఖ్యలో ఈ కంపెనీకి రసాయన వ్యర్థాలను తీసుకురావడం కొన్నేళ్లుగా జరుగుతుంది.

**ఫైవ్ స్టార్ కోసం దొంగ దారులు**
అయితే ప్రజలను నానా విధాలుగా ఇబ్బంది పెడుతున్న ఈ కంపెనీ ఫైవ్ స్టార్ రేటింగ్ కోసం ప్రతి సంవత్సరం పోటీ పడుతుంటది. అందులో భాగంగా ఈసారి ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేందుకు ఫైవ్ స్టార్ రేటింగ్ రేసులోకి వెళ్లాలని గట్టిగా ప్రయత్నం చేస్తుంది. ఈ ప్రయత్నానికి రేటింగ్ ఇచ్చేందుకుగాను అంతర్జాతీయ జాతీయ స్థాయిలో ప్రస్తుతం ఆడిట్ జరుగుతుంది.రెండు రోజులుగా ఈ కంపెనీలో ఆడిట్ జరుగుతుండడంతో ఆడిట్ బృందం కంటపడకుండా ప్రమాదకరమైన ఈ రసాయన వ్యర్థాల ట్యాంకర్లను వేపల మాదారం రూట్ కు మళ్ళించారు. ఈ ఆడిట్ బృందం చుట్టుపక్క పరిసర ప్రాంత వాతావరణాన్ని పరిశీలిస్తుంది. ప్రజాప్రతినిధులు ఇతర ప్రముఖుల అభిప్రాయాలను సేకరిస్తుంది. ఈ కంపెనీ ద్వారా ఈ ప్రాంత వానికి మేలు జరుగుతుందా లేదా కీడు జరుగుతుందా అనే అంశాలపై లోతుగా అధ్యయనం చేస్తుంది. ఈ అధ్యయనంలో అన్ని సానుకూలతలే వ్యక్తమైతే మాత్రం కంపెనీ యాజమాన్యం లక్ష్యం ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం. కాబట్టి ఈ ప్రాంతంలో ఈ కంపెనీ సాగిస్తున్న దురాగతాలను ఆడిట్ బృందం బహిరంగంగా వివరించాల్సిన అవసరం ఉంది. ఈ కంపెనీకి కొన్నేళ్లుగా వస్తున్న ఫార్మా వేస్టేజ్ ట్యాంకర్ల సంఖ్య వేలల్లోకి చేరింది. ఈ రసాయన వ్యర్థాలను కంపెనీలో మండించడం వల్ల వెలువడే కాలుష్యం ఈ ప్రాంత ప్రజలను క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు గురి చేస్తున్నాయని స్థానిక ప్రజలు ప్రత్యేక వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.